కుడు మంచి ఆరోగ్యవంతుడుగను, భూమిపై యిటు అటు తిరుగుచున్నప్పుడు మంచి ఉత్సాహముగను ఉండవలయును.

ఈ పంగల పుల్లలోగల విచిత్రమేమనగా, ఒక అరగంట వరకు బాగుగ పనిచేయును. మరల ఒక అరగంట పనిచేయకుండా ఉండవచ్చును. కారణమేమనగా సాధకునిలోగల దీక్ష తగ్గి, మనోచాంచల్యము యేర్పడుటయే. గనుక సాధకుడు పవిత్రముగయుండి, మనోనిగ్రహముతో, భగవద్భక్తితో, ఓర్పుతో పంగలపుల్లను ఉపయోగించినయెడల, భూమిలో ఉండే నీటిప్రవాహములు, నిధులు, వెండి, బంగారము, రాగి, ఇనుము మొదలగు ఖనిజములను సులభముగ తెలుసుకొనవచ్చును. ఈ ఆచారము మన ధేశమునందేగాక పాశ్చాత్యదేశములలో కూడా విశేష వాడుకలోనున్నది,

పంగలపుల్ల సుమారు వ్రేలెడులావు కలిగి. సుమారు పద్దెనిమిది అంగుళముల పొడవు కలిగి ఉండవలయును. పంగల అడుగు భూమిపైకి ఉండుభాగున పట్టుకొనవలయును. ఏ ప్రదేశమున జలనాడులుగాని, నిధులుగాని, బంగారు, వెండి, రాగి మొదలగు ఖనిజములుగాని యున్నవో, లేవో తెలుసుకొన దలచినప్పుడు; ఈ పంగలపుల్ల చేతితో పట్టుకొని యిటుఅటు తిరుగుచున్నచో, జలనాడులుగల ప్రదేశములలో, పంగలపుల్ల కొంచెము కదిలి, క్రిందకు లాగినట్లు అగును. అక్కడనే జలనాడులున్నవని తెలుసుకొని, అక్కడ త్రవ్వవలయును.

# జలార్గళశాస్త్రము

(ఆంధ్ర తాత్పర్య సహితము)

గ్రంథకర్త:

శ్రీ వరాహమిహిరాచార్యులు

వ్యాఖ్యాత:

శ్రీ బి. ఎ. వి. స్వామిగారు



ప్రకాశకులు:

**శ్రీ లక్ష్మీనారాయణ బుక్ డిపో**
ఆకుల సూర్యనారాయణ & బ్రదర్సు
రాజమండ్రి-1

కాపీరైటు.] 1974 [వెల 1-25 1.50

H. No. 17-1-130

ప్రథమ ముద్రణ
1,000 ప్రతులు

సర్వహక్కులు:
ప్రకాశకులవి

ముద్రణ:
విశ్వతేజ్ ప్రింటింగ్ ప్రెస్
ఠిక్రివపల్, రాజమండ్రి.

# పీఠిక

జలము అనగా నీరు. అర్గళము అనగా ఉంధుచోటు. ఏదైనను ఒక విషయమును గురించి భోదించునది శాస్త్రమనబడును. అంగుచే జలార్గళశాస్త్రము-అనగా భూమిలో నూతులు వగైరాలు త్రవ్వుటకు,ఎక్కడ త్రవ్వినజలముదొరకునో-భూమిలో జలనాడులు ఉండు ప్రదేశములు ఎక్కడఉన్నవో తెలుసుకొను విధానములు తెలుపునది "జలార్గళ శాస్త్రము" అనబడును. ప్రస్తుతములో ఆంధ్రప్రదేశములో, భూమియందుండు జలనాడులు తెలుసుకొనుటకు యీ జలార్గళశాస్త్రము ఒక్కటే ఆధారముగనున్నది. ఇక వేరే గంధములులేవు. ఈ గ్రంధకర్త "మిహిరాచార్యులు" వారు. ఈయనకు మహాకవికాళిదాసు "ఖ్యాతో వరాహమిహిచార్య" అనిబిరుదు ఇచ్చెను. మిహిరాచార్యుడు భోజమహారాజు ఆస్థానములో నవరత్నములను బిరుదుగాంచిన పండితులలో ఒకడు. భోజుని ఆస్థానములో కాళిదాసు, మిహిరాచార్యుడు మొదలైన పండితులు తొమ్మండుగురు ఉండెడివారు. వారే నవరత్నములను ఖ్యాతితో విలసిల్లెడివారు. మిహిరాచార్యుడు భోజుని ఆస్థాన సిద్ధాంతి, జ్యోతిషశాస్త్రవేత్త. సూర్యోపాసకుడు గొప్ప దైవబలసంపన్నుడు. జ్యోతిషశాస్త్రములో అంతటి మహాపండితుడు. ఆయన తరువాత మన భారత

దేశమున ఎవరును జన్మించలేదు. ఆ మహాపండితుడు లోకోపకార బుద్ధితో జ్యోతిషశాస్త్రములో "బృహత్సంహిత" యను ఒక గ్రంధమువ్రాసెను.ఆ గ్రంధములో యీ జలార్గళశాస్త్రము ఒక అధ్యాయములో వివరింపబడెను. జలశూన్యమైన ప్రదేశములలో, ఆయా భూముల లక్షణములు బట్టి, జలంబులుండు ప్రదేశములును, అట్టి జలనాడులు ఆ స్థలములో ఎంతలోతున ఉండునది, మొదలగు సమస్త విషయములు, ప్రతివారికి సులభముగ తెలియునట్లు వ్రాసెను. నిజముగ ఇది అత్యంతంతోపయుక్తమైనది.వ్యవసాయముచేయు,వారలకు,యింకనుసమస్తజనులకు యీ గ్రంధము విశేష ఉపయోగమైనది. దైవబలసంపన్నుడైన వరహమిహిరాచార్యుని కృపచే మనకు యీ విజ్ఞానము లభించెను. ప్రతివారును యీ గ్రంధముచదివి, ఉపయోగము పొందుదురను, అభిప్రాయముతో, దీనికి నేను తెలుగు తాత్పర్యము వ్రాసియుంటిని.

—:•:—

శ్రీరస్తు

మహాగణాధిపతయే నమః

# జలార్గళశాస్త్రము

శ్లో. పుంసస్సర్వ సుఖైకసాధనపరా సౌందర్య గర్వోద్ధుర.
క్రీడాలోలవిలాసినీ జనమనస్స్మిత ప్రమోదావహాః,
గుంజ ద్భృంగ వినిద్ర పంకజభృతస్ఫారోల్లస ద్దీర్ఘికా,
యుక్తా స్సంతి గృహేషు యస్య విపులారామా స్సపృధ్వీపతిః.

తా॥ లోకమున మానవులకు దాహము తీర్చుకొనుటకు, స్నానమునకు, క్రీడలకు మొదలైన సకల సౌకర్యములకు ఉపయోగమైనదియు, మిగుల మనోహరముగ ఉండి అనేక విధములైన జలక్రీడలుజేయు సుందరీమణుల మనస్సునకు ఉల్లాసము కలుగజేయునట్టియు, చెవులకు యింపుగ ఝుంకారముజేయు తేనెటీగలతోగూడి, బాగుగ వికసించిన కమలములతో నిండి, చూచుటకు నేత్రానందముగ నుండునదియు, సంపూర్ణముగ ఉదకము కలిగి, విశేషముగనుండు నడబావులు, ఉద్యానవనములు ఎవని గృహమునందుండునో అతడేరాజు. అతడే పృధ్వీపతి. భోగములు గోరు పురుషులకు స్త్రీలు ఎట్లు సుఖము కలుగ జేయుదురో, ఆరీతిగనే నడబావులు మొదలగునవి కలుగజేయును. అందుచే మానవుడు తన సౌఖ్యమునకై, పైన చెప్పబడిన లక్షణములతో విలసిల్లు వాపీకూపతటాకములు నిర్మించవలయును.

ఉపవనమివవారిమధ్య మగ్నంవిమలతయా ప్రతి
బింబితం దధానా, శశికరనికరేణ పూరితేవ క్వచి
దుపనేయ పయస్సుఖాయవాపీ. 2

తా॥ నడబావిచుట్టును దట్టముగ నానావిధములైన పువ్వులతో విరాజిల్లుచుండు వృక్షములు పెంచవలయును. ఆ వృక్షములు నడబావియందు మునిగియున్నవో అనువిధముగ కంటికి మనోహరముగ గాన్పించునట్లు, చంద్రికిరణములవలె మిగుల చల్లదనముగనుండునట్లును, జలనిర్గమన యంత్రోపాయములతో ఒప్పారుచుండునట్లును నడబావిని సౌందర్యముగ నిర్మించవలయును.

సీరాయుక్సలిలాం సుఖావతరణాం తీరస్థపుష్ప
ద్రుమాం కూజద్వృక్షవిహంగమాం సుతరణీ
మత్యాయతాం దీర్ఘికామ్, కుర్యాత్తత్రసముల్ల
సత్కమలినీపత్రైః క్వచి చ్ఛాయ్య మలాం శ్యాం
మాలోకనమాలికాం విధతీం నీలోత్పలానిక్వచిత్. 3

తా॥ అనేక జలనాడులతో కూడినదియు, లోపలకు సుఖముగ దిగుటకు చక్కనీసోపాన (మెట్లు) మార్గముగలదియు, శ్రవణానంద సంధాయకముగ కిలకిలారావములు జేయుచుండు నానావిధ పక్షులుగూండ్లు కటుకొని సుఖముగయుండు నానావిధఫలవృక్షములతో విలసిల్లుచుండునదియు, చిత్రవిచిత్రములైన పడవలతోను విలసిల్లుచు నేత్రానంద సంధాయకముగనుండు నడబావులను నిర్మించవలయును.



స్పటికరజతవర్ణో నీలరాజీవిచిత్రః కలశసదృశ
మూర్తి శ్చారువంశ స్స కూర్మః, అరుణసమవ
పూర్వా సర్షపాకారచిత్రై స్సకలనృప మహత్త్వం
మందిరస్థః కరోతి. 4

తా॥ స్పటిక, రజతవర్ణములతోను, నీలమణికాంతితో సమానమైన కాంతితోను విరాజిల్లుచు కుండవంటి ఆకారములో అందమైన వీపుకలదిగను, ఎఱ్ఱని శరీరమును, ఆవగింజలంత తెల్లని మచ్చలు గలిగినటువంటియు తాబేలును ఆనడబావియందు నుంచవలయును.

అంజనభృంగ శ్యామతనుర్వా బిందువిచిత్రో
వ్యంగశరీరః, సర్పశిరావాస్థూల గళోయస్సోపి
నృపాణాంరాష్ట్ర నివృద్ధ్యై. 5

తా॥ లేదా కాటుకవంటిగాని, తేనెటీగవంటిగాని నల్లని శరీరము కలిగి, మచ్చలతోయుండి, ఎట్టి అంగవైకల్యములులేక సర్వాంగ సుందరమైన శరీరమును, స్థూలమైన కంఠమును, సర్పాకారముగనుండు శిరమును కలదిగనుండిన రాజులకు రాజ్యలాభమును కలుగజేయును.

వైడూర్యత్విట్ స్థూలకంఠ స్త్రికోణో గూఢ
చ్ఛిద్రశ్చారువంశశ్చ శస్తః, క్రీడావాప్యాం
తోయపూర్ణే మణావా కార్యః కూర్మో మంగ
ళార్థం నరేంద్రైః. 6

తా॥ ఇదివరలో చెప్పబడిన నడబావులవలెగాక, వైడూర్యమణివంటి కాంతిగలిగి, స్థూలమైన కంఠము, త్రిభుజాకారము,

మఱుగుపడి, పైకి కాన్పించకయుండిన మర్మాంగములతోను, స్నిగ్ధగాత్రములతోను, అందమైన వీపును కలిగి, చూచుటకు సుందరముగనుండు తాబేటిని క్రీడలకై నిర్మింపబడు బావుల యందుగాని, జలాశయములలోగాని యుంచినచో యజమానునకు సకల భోగభాగ్యములు కలుగును.

ద్వారహీనో భవేత్కూపో ద్వారేణైకేన
వాపికా, నైకద్వారా పుష్కరిణీ దీర్ఘాకారాతు
దీర్ఘికా, కుల్యా విధూతతోయాశ్చ తటాకాః పరికీర్తితాః॥ 7

తా॥ ద్వారములు లేకున్నచో కూపమనియు, ఒక ద్వారముండిన వాపి అనియు, అనేక ద్వారములున్నచో పుష్కరిణి అనియు, దీర్ఘాకారములో నున్నచో దీర్ఘిక అనియు, లోపలకు ప్రవేశించుటకు, బైటకు వచ్చుటకు చక్కని మార్గములు కలిగి సమృద్ధిగ జలము కలిగి యుండునది తటాకమనియు చెప్పబడినది.

విలంబినో యత్రతటద్రుమావపుర్విలోకయంతి
ప్రసవేషునైరివ, శమం దిశంతః కలహంసభూష
ణా క్వచిద్భవేత్పుష్కరిణీ మనోరమాః. 8

తా॥ ఏదిచూచుటకు అతిమనోహరముగ యుండి, గట్టున మిగుల దట్టమైన ఆకుల కొమ్మలతోయుండి, మార్గాయాసము బోగొట్టుచు నీడనిచ్చునట్టి వృక్షరాజములు కలిగి; హంస, కారండవ, చక్రవాక, కుక్కుట మొదలగు పక్షులతో యొప్పారుచు మనోహరముగ నుండునో, అది పుష్కరిణీ అనబడుచున్నది.

అర్జునముస్తోశీరై స్సనాగకోశాతకాలమలక చూ
ర్ణైః, కతకఫలచూర్ణముక్తైః కూపే యోగః ప్రదాతవ్యః॥ 9



శ్లో. కలిలం కటుకం లవణం విరసం సలిలం చాశుభగంధిభవేత్,
తదనేనభవత్యమలంసరసం శుభగంధిగుణైస్సపరైశ్చయుమ్. 10

తా॥ పైన చెప్పబడిన విధముగ నిర్మింపబడిన వాపీ,కూప తటాకాదులలోని జలము ఉప్పగయున్నను, బురదగయున్నను వగరుగాయున్నను, దుర్గంధముగయున్నచు, వంకమద్దిచెట్టుపట్ట, తుంగగడ్డలు, వట్టివేళ్ళు, శొంఠి, బీరగింజలు, ఉసిరికపొట్టు, చిల్లగింజలు, వీటినిదెచ్చి ఎండబెట్టి చూర్ణముచేసి అట్టి జలాశయములలోవైచిన, అవి మధురజలంబులగును.

శ్లో. ధర్మ్యం యశస్యం చవదామ్యతోహం జలా
ర్గళం యేనజలోపలబ్ధిః, పుంసాంయథాసన్తి
సిరాశ్శరీరేతథా వనావున్నత నిమ్నసంస్థాః. 1

తా॥ భూలోకముననుండు సమస్తజనులు సులభముగ భూమిలో జలనాడులుండు స్థలములు తెలుసుకొనుటకై సంపత్కరమును, యశస్కరమును అయిన జలార్గళశాస్త్రమును చెప్పుచున్నాను. మానవులశరీరములో ఏ విధముగ రక్తము ప్రసరించు నుండునాడులున్నవో, అదేవిధముగ యీ భూమిలో అంతటను జలనాడులు ప్రవహించుచుండును,

శ్లో. ఏకేన వర్ణేన రసేనచామ్భశ్చ్యుతంనభస్తో
వసుధావిశేషాత్. నానారసత్వం బహువర్ణతాం
చగతం పరీక్ష్యం క్షితితుల్యమేవ. 2

తా॥ ఉదకము ఆకాశమున నుండు మేఘములచే ఒకే రుచియు, ఒకే రంగును కలిగి భూమిమీద వర్షరూపమున పడు

చుండును. కాని ఆ వర్షపునీరు పడుభూవిశేషములను బట్టి, అనేక రుచులు కలదిగను, అనేకరంగులు కలదిగను అగుచున్నది. కావున భూవిశేషములను బాగుగ పరిశీలించి బావులు త్రవ్వవలయును.

శ్లో. పురుహూతానలయమ నిరృతి వరుణ వరేందు
శంకరాదేవాః, ఉన్నేతవ్యాః క్రమశః పూర్వా
దీనాం దిశాంపతయః. 3

తా॥ తూర్పు మొదలుగా ఎనిమిది దిక్కులకు వరుసగా ఇంద్ర, అగ్ని, యమ, నిరృతి, వరుణ, వాయు. సోమ,శంకరులు అధిపతులు

శ్లో. దిక్పతినామ్న్యశ్చసిరానవమీమధ్యేమహాసిరానామ్ని
ఏతాభ్యోన్యాశ్శతశోవినిస్సృతా నామభిఃప్రథితాః 4

కనుక యీ దిశలనుండి వచ్చు జలనాడులు ఆదిక్పాలకుల నామములు కలవిమైయుండును. మధ్యభాగమున పాతాళము నుండి వచ్చుతొమ్మిదవనాడి మహాసిరయను నామము కలిగియున్నది. ఇట్టి నామములుకల నాడులేగాక యింకను అనేక నాడులు అనేకనామములతో వెడలుచుండును. అయినను అట్టి జలనాడులన్నింటియందను పైన చెప్పబడిన తొమ్మిదినాడులు మాత్రమే ప్రసిద్ధములును, ప్రశస్తములును అయియున్నవి. ఇట్లు అనేకనాడులు భూమియందున్నవి. ఇట్టి నాడులు అన్నియు అనేక నామములతోనున్నవి.

శ్లో పాతాళాదూర్ధ్వసిర శుభ ప్రదాశ్చతుస్సంస్థిత యశ్చ,
కోణదిశస్వల్పజలస్సిరానివిత్తాన్యతో వక్ష్యే 5



తా॥ పాతాళమునుండి ఊర్ధ్వముఖముగ ప్రవహించుచుండు మహాసిర అనునాడియు, తూర్పు, దక్షిణము, పడమర, ఉత్తర దిశలనుండి ప్రవహించుచుండు నాడులును శుభప్రదములును, ప్రశస్తములును అయియున్నవి. ఆగ్నేయ, నైరృతి, వాయవ్య, ఈశాన్యములనుండి ప్రవహించు చుండునాడులు అన్నియు స్వల్పముగ జలములు కలిగి ఉండును. అట్టి నాడులు భూమియందు ఎక్కడ ఉండునో ఆ నాడులుండు స్థలములు తెలుసుకొను విధానము చెప్పుచున్నాను.

శ్లో. యదివేతసోంబురహితే దేశే హస్తైస్త్రిభిస్తతః
పశ్చాత్, సార్ధె పురుషే తోయం వహతి సిరా పశ్చిమా
యతనా. 6

తా. నిర్జల భూములలో నీరు ప్రబ్బలి చెట్టు ఉన్నచో, దానికి పడమద దిక్కున మూడు మూరల దూరములో ఒకటిన్నర పురుష ప్రమాణము త్రవ్విన అక్కడ పశ్చిమ దిశనుండి ప్రవహించుచుండు జలనాడియుండును, (పురుష ప్రమాణము అనగా సుమారు ఆరు అడుగులు. ఒకటిన్నర పురుష ప్రమాణము అనగా తొమ్మిది అడుగులు.)

శ్లో. చిహ్నమపి సార్ధ పురుషేమండూకః పాండరోథ
మృత్పీతా, పుటభేదకస్తు తస్మాత్పాషాణో భవతితో
య మధః. 7

తా. ఆ ఒకటిన్నర పురుష ప్రమాణము లోతుననే తెల్లని కప్పయు, పచ్చని మృత్తికము, దానిక్రింద అయుధములు, ఇతర

సాధనములచే బ్రద్దలు కొట్టుటకు వీలు అయిన పాషాణమును, దాని క్రింద జలమును ఉండును. పురుష ప్రమాణము అనగా 120 అంగుళములని కొందరు అర్ధము చెప్పుచున్నారు. అనగా 10 అడుగులు. పురుషుడు నీట దుముకునప్పుడు తన చేతులను బాగుగ సాచి పైకెత్తి దుముకునుగాన ఆ ప్రమాణమునే పురుష ప్రమాణముగ గ్రహించవలయునని చెప్పుచున్నారు.

శ్లో. జమ్బ్వాశ్చోదగ్ఘస్తైస్త్రిభిస్సిరాధో నరద్వయే
త్వేంద్రీ, మృల్లోహగంధికా పాండరోథ పురుషేథ
మండూకః. 8

తా. నిర్జల ప్రదేశమున నేరేడు చెట్టు ఉన్నచో, ఆ చెట్టునకు ఉత్తరమున మూడుమూరల దూరములో రెండు పురుష ప్రమాణములో మన తూర్పునుండి ప్రవహించుచుండు ఐంద్రి యను పేరుగల జలనాడి యుండును. మరియు అక్కడ ఒక్క పురుష ప్రమాణము లోతునందే ఇనుము వాసనతో నుండు మట్టియు, తెల్లని కప్పయు కనబడును.

శ్లో. జంబూవృక్షస్య ప్రాగల్మీకో యధి భవేత్సమీపస్థః,
తస్మాద్దక్షిణ పార్శ్వే సలిలం పురుషద్వయే సాధు. 9

తా. నిర్జల ప్రదేశమున నుండు నేరేడు చెట్టునకు తూర్పు దిక్కున పుట్ట యున్నచో, దానికి సమీపముగ దక్షిణదిశయందు రెండు పురుష ప్రమాణములు లోతు త్రవ్విన, అక్కడ అతి మధురమైల జలనాడి యుండును.

శ్లో. అర్ధ పురుషేచ మత్స్యః పారావత సన్నిభశ్చపాషాణః
మృద్భవతిచాత్ర నీలా దీర్ఘం కాలంచ బహుతోయమ్. 10



తా. అక్కడే అర్ధ పురుష ప్రమాణములోతులో ఒక చేపయు, పావురము రంగుగల పాషాణమును, నల్లని మట్టియు దాని క్రింద అశోష్యమైన జలమును ఉండును.

శ్లో. పశ్చాదుదుంబరస్య త్రిభిరేవకరైర్నరద్వయే సార్ధే.
పురుషే సితోహి రశ్మాంజనో పమోధ సిరాసుజలా. 11

తా, జలము లేని ప్రదేశమున అత్తి చెట్టు ఉన్నచో దానికి పడమర దిక్కున మూడు మూరల దూరములో రెండున్నర పురుష పరిమాణము లోతు వరకు త్రవ్వినచో, అక్కడ ఒక పురుష ప్రమాణము లోతులో తెల్లని సర్పమును, నల్లని రాయియు, దాని క్రింద తూర్పుదిక్కునుండి ప్రవహించుచున్న ఒక జలనాడి మధుర జలముతో నుండును.

శ్లో. ఉదగర్జునస్య దృశ్యో వల్మీకో యదితతోర్జునాద్ధస్తైః
త్రిభిరంబు భవతి పురుషైస్త్రిభిరర్ధ సమన్వితైః పశ్చాత్.

తా. నీరులేని ప్రదేశమున మద్దిచెట్టు ఉన్నచో, దానికి ఉత్తర దిశయందు పుట్ట ఉన్నయెడల, ఆ మద్దిచెట్టునకు పడమర దిక్కున మూడుమూరల దూరములో మూడున్నర పురుష పరిమాణము లోతు త్రవ్విన అక్కడ పరిశుద్ధమైన తెల్లని నీరుగల జలనాడి లభించును.

శ్లో. శ్వేతాగోధార్ధనరే పురుషేమృద్ధూసరా తతః కృష్ణా
పీతా సితా సుసికతా తతో జలం నిర్దిశేద్ధవశమ్. 13

తా. పైన చెప్పబడిన తావులో అర్ధ పురుష ప్రమాణము లోతులో తెల్లని ఉడుమును, బూడిద రంగు మట్టియు, తరు

వాత నల్లనిమట్టియు, దాని క్రింద తెలుపు పచ్చ రంగులు గల యిసుకయు, దాని క్రింద తియ్యని జలముగల జలనాడియు ఉండును.

శ్లో. వల్మీకోప చితయాం నిర్గుండ్యాం దక్షిణేన కథిత కరైః,
పురుషద్వయే సపాదే స్వాదుజలం భవతి చాశోప్యమ్.౧౪.
రోహిత మత్స్యోర్ధన మత్కపిలా పాండరా తతః
పరతః సికతా పశర్కరావా క్రమేణ వరతోభవత్యంభః 15

తా నీరులేని తావులందు నల్లవావిలి చెట్టునకు చుట్టును పుట్టయున్నచో దానికి దక్షిణమున మూడుమూరల దూరములో రెండుంబాతిక పురుష ప్రిమాణము లోతు త్రవ్విన అక్కడ ఏన్నటికివి ఎండి పోని జలనాడి యుండును. అక్కడనే అర్ధ పురుష ప్రమాణము లోతులో ఎఱ్ఱని చేపయు, దాని క్రింద నల్లని మట్టియు, దాని క్రింద తెల్లని మట్టియు, దానిక్రింద గుల్లకరాళ్ళతోయున్న సన్నయిసుకయు, దానిక్రింద జలనాడీయు ఉండును.

శ్లో. పూర్వేణయది బదర్యా వల్మీకో దృశ్యతే జలం పశ్చాత్।
పురుషైః త్రిభి రాదేశ్యం శ్వేతా భాగో ధికార్ధనరే॥ 16

తా. నిర్జల ప్రదేశమున రేగు చెట్టునకు తూర్పున పుట్ట యున్నచో దానికి పడమట దిక్కున మూడు పురుష ప్రమాణ ములు లోతు త్రవ్వినను అక్కడ ఒక మంచి జలనాడి కాన్పించును. అక్కడనే అర్ధపురుష ప్రమాణము లోతులో తెల్లని ఉడుము ఉండును.



శ్లో. సపలా శాబదరీచేద్దిశ్య పరస్యాం తతోజలంభవతి,
పురుషత్రయే సపాదే పురుషేత్రచ డుండుభశ్చిహ్నమ్.

తా. నిర్జల ప్రదేశమున మోదుగ చెట్టును, రేగుచెట్టును కలసి యున్నచో, దానికి పడమట దిక్కునందు మూడుంబాతిక పురుష ప్రమాణములోతున ఒక జలనాడియుండును. అందొక పురుష ప్రమాణము లోతులో విషములేని రెండు తలల పాముండును.

శ్లో. బిల్వోదుంబర యోగే విహాయ హస్త త్రయం తు
యామ్యేన, పురుషైః త్రిభిరంబు భవే త్పురుషే
సార్ధైతు మండూకః. 18

తా. నిర్జల ప్రదేశమున అత్తిచెట్టు, మారేడు చెట్టును కలిసి యున్నచో, వాటికి దక్షిణ దిక్కున మూడు మూరల దూరముతో మూడుపురుష ప్రమాణముల లోతున ఒక జలనాడియుండును. ఒకటిన్నర పురుష ప్రమాణము లోతులో ఒక కప్పఉండును.

శ్లో. కాకోదుంబరి కయా, వల్మీకో దృశ్యతే సిరా తస్మిన్,
పురుషత్రయే సపాదే పశ్చిమ దిక్ స్థావ హాతి సాచ. 19.
ఆ పాండుపీతి కామృద్గేర సవర్ణశ్చ భవతి పాషాణః,
పురుషార్ధె కుముధ నిభో దృష్టి పథం ము షికోయాతి. 20

తా. నిర్జల తావులందు కుక్క మేడి చెట్టుక్రింద పుట్ట యున్నచో, దానికి మూడుమూరల దూరములో మూడుంబాతిక పురుష ప్రమాణములోతున పశ్చిమ దిశనుండి ప్రవహించుచుండు

వారుణియను పేరుగల ఒక జలనాడి గాన్పించును. అక్కడ అర్థపురుష ప్రమాణము లోతులో తెలుపు, పచ్చరంగులు గల మట్టియు, తెల్లని రాయియు దాని క్రింద తెల్లని ఎలుకయు ఉండును.

శ్లో. జలపరిహీనేదేశే ఫల్లకవృక్షో యదా దృశ్యః,
ప్రాచ్యాం హస్తత్రితయే వహతి సిరా దక్షిణా ప్రథమమ్.
మృన్నీలోత్పల వర్ణా కాపోతా దృశ్యతే తదా తస్మిన్,
హస్తే జగంధిమత్స్యో భవతి ప్రయోల్పంచ సక్షారమ్. 22

తా. జలము లేని ప్రదేశములలో బ్రహ్మమేడిచెట్టు ఉన్నచో దానికి తూర్పున మూడు మూరల దూరములో మూడు పురుషుల ప్రమాణము లోతున దక్షిణదిక్కునుండి ప్రవహించుచున్న యామ్యయను పేరు గల జలనాడియు, దాని క్రింద నీల వర్ణము గల మట్టియు, పావురాయి రంగుగల మట్టియు, దాని క్రింద మేక వాసనగల చేపయు, దాని క్రింద అతి స్వల్పముగ నీరు ప్రవహించుచుండు జల నాడి ఉప్పు నీటితోనుగాన్పించును.

శ్లో. శోణాకతరో రపరోత్తర తస్సిరా కరావతి క్రమ్యా,
కుముదా నామసిరాసా పురుషత్రయ వాహినీ భవతి. 23

తా. నీరులేని ప్రదేశములలో ఎఱ్ఱజిల్లేడు చెట్టు ఉండి, దానికి వాయవ్యమున రెండుమూరల దూరములో మూడు పురుష ప్రమాణము లోతులో 'కుముద' అను పేరుగల జలనాడి ఉండును,

శ్లో. ఆసన్నో వల్మీకో దక్షిణపార్శ్వే విభీత కస్యయది.
అధ్యర్థే తస్యసిరాపురుషేజ్ఞేయాతతః ప్రాచ్యామ్. 24



తా. జలములేని ప్రదేశములలో తాండ్రిచెట్టునకు సమీపముగ దక్షిణ దిక్కున పుట్టయున్నచో, దానికి తూర్పున, రెండుమూరల దూరములో ఒకటిన్నర పురుష ప్రమాణము లోతున జలనాడి యుండును.

శ్లో. తస్యైవపశ్చిమాయాం దిశి వల్మీకో యదాభవేద్ధస్తే,
తత్రోదగ్భవతి సిరా చతుర్భిరర్ధాధికైః పురుషైః. 25
శ్వేతో విశ్వంభరకః ప్రథమే పురుషే తు కుంకుమాభోశ్మా
అపరస్యాం దిశి చ సిరా నశ్యతి వర్షత్రయే తీతే. 26

తా॥ జలము దొరకని తావులలో తాండ్ర చెట్టుగాని జువ్వి చెట్టుగాని యుండి, దానికి పడమటదిక్కున పుట్టయున్నచో దానికి మూరెడు దూరములో, నాలుగున్నర పురుష ప్రమాణములోతున ఉత్తరమునుండి ప్రవహించుచుండు జలనాడి దొరకును. అక్కడనే ఒక పురుష ప్రమాణము లోతులో తెల్లని మట్టియు, దానికిగ్రింద తాబేలును, దానికిగ్రింద కుంకుమ వర్ణము గల పాషాణమును ఉండును. కానీ అచ్చట జలనాడి మూడు సంవత్సరములు తరువాత నిలిచిపోవును.

శ్లో. సకుశస్సిత ఐశాన్యాం వల్మీకో యత్ర కోవిదారస్య,
మధ్యేతయోర్నరై రర్ధపంచమైస్తోయ మక్షోభ్యమ్. 27
ప్రథమే పురుషే భుజగః కమలోదరసన్నిభో మహీరక్తా
కురువిందః పాషాణశ్చిహ్నాన్యేతాని వాచ్యాని. 28

తా॥ జలములేని ప్రదేశములలో కాంచనపు చెట్టు ఉండి, దానికి ఈశాన్యముగ దర్భతో యున్న పుట్ట ఉన్నయెడల, వాటి

మధ్య అయిదున్నర పురుష ప్రమాణము లోతులో ఎన్నటికి ఎండిపోని జలనాడి ఉండును. అక్కడ ఒక పురుష ప్రమాణము లోతులో సర్పమును, తరువాత ఎర్రని మట్టియు, ఎర్రని రంగు గల పాషాణమును ఉండును.

శ్లో. యది భవతి సప్తపర్ణో వల్మీకవృతస్తదుత్తరే తోయమ్,
వాచ్యం పురుషైః పంచభి రత్రాపి భవంతి చిహ్నాని. 29
పురుషార్ధే మండూకః పురుషేహరితాళసన్నిభా భూశ్చ,
పాషాణో భ్రనికాశస్సౌమ్యా చ సిరా శుభాంబువహా. 30

తా॥ జలములేని ప్రదేశములో ఏడాకుల అరటి చెట్టు పుట్టతో చుట్ట బడియుండిన దానికిక్రింద అయిదు పురుషుల ప్రమాణము లోతు వరకు త్రవ్విన జలనాడి దొరకును. అక్కడ అర్ధపురుష ప్రమాణము లోతులో కప్పయు, పురుష ప్రమాణము లోతున హరిదళమువంటి మట్టియు, దానికిక్రింద నల్లని పాషాణమును, దానికిక్రింద ఉత్తర దిశనుంచి ప్రవహించుచుండు జలనాడియు దొరకును.

శ్లో. సర్వేషాం వృక్షాణామధస్థితో దర్దురో యదా దృశ్యః,
తస్మాద్ధస్తే తోయం చతుర్భి రర్ధాధికైః పురుషైః. 31
పురుషే హి భవతి నకులో నీలామృత్పీతికా చ శ్వేతా చ,
దర్దురసమాన రూపః పాషాణో దృశ్యతే చాత్ర. 32

తా. జలములేని ప్రదేశములలో ఏ వృక్షముక్రిందనైనను కప్పయున్నచో, ఆ చెట్టునకు మూరెడుదూరములో నాలుగున్నర పురుషుల ప్రమాణములోతులో ముంగిసయు, దాని



క్రింద నల్లనిమట్టియు, దానికిక్రింద పచ్చనిమట్టియు, దానికిక్రింద తెల్లనిమట్టియు, దానికిక్రింద కప్పవర్ణముగల పాషాణమును ఉండును.

శ్లో॥ యద్యహినిలయో దృశ్యో దక్షిణతస్సంస్థితః కరంజస్య,
హస్తద్వయేతు యామ్యే తోయం పురుషద్వయేసార్ధే. 33
కచ్ఛపకః పురుషార్ధే ప్రథమం చోత్పద్యతే సిరా పూర్వా
ఉదగన్యా స్వాదుజలా హరితోశ్మాథ స్త్రిస్తత్ర స్తతస్తోయమ్.

తా. నీరు దొరకని తావులలో కానుగచెట్టు ఉండి, దానికి దక్షిణ దిశయందు పుట్టయున్నచో దానికి యామ్యభాగమున రెండుమూరల దూరములో రెండున్నర పురుష ప్రమాణములోతున జలముండును. అందర్ధ పురుష ప్రమాణములోతులో తాబేలును, దానికిక్రింద తూర్పుదిశనుండి ప్రవహించుచుండు జలనాడియు, దానికిక్రింద ఉత్తర దిశనుండి ప్రవహించుచుండు మరియొక జలనాడియు, దానికిక్రింద పచ్చనిరాయియు, దానిక్రింద జలము ఉండును.

శ్లో॥ ఉత్తరతశ్చ మధూకా దహినిలయో దృశ్యతేయదాసేయమ్
పరిహృత్య పంచహస్తా నష్టార్ధే పౌరుషే ప్రథమమ్. 45
అహిరాజః పురుషేస్మిన్ ధూమ్రాధాత్రీ కుళుత్థవర్ణో
శ్మా మాహేంద్రీ భవతి సిరావహతి సఫేనం సదాతోయమ్.

తా. జలము దొరకని ప్రదేశములలో ఇప్పచెట్టునకు ఉత్తరమున పుట్టయున్నచో దానికి ఉత్తరముగ అయిదు మూరల దూరములో, నాలుగు పురుష ప్రమాణములు లోతున తూర్పు

నుండి ప్రవహించుచుండు మాహేంద్రియను జలనాడి ఉండును ఆ జలము నురుగుతో కూడినదిగ యుండును. అందు ఒక పురుష ప్రమాణము లోతులో సర్పమును, ధూమ్రవర్ణముగలమట్టియు, దానిక్రింద ఉలవవర్ణముగల ఱాయియు ఉండును.

శ్లో॥ వల్మీక స్స్నిగ్ధో దక్షిణేన తిలకస్య సకుశదూర్వశ్చేత్,
పురుషైః పంచభిరంభో దిశివారుణ్యాం సిరాపూర్వా. 37

తా. నీరు దొరకని తావులలో బొట్టుగ చెట్టునకు దక్షిణమున దర్భలతోను, గరికతోను ఉన్నపుట్ట ఉన్నచో, ఆ పుట్టకు పడమటి దిక్కున అయిదు పురుష ప్రమాణము లోతున పడమటి దిశనుండి ప్రవహించువారుణి యనుజలనాడియు, దాని క్రింద తూర్పుదిశనుండి ప్రవహించుచుండు మరియొక జలనాడియు దొరకును.

శ్లో॥ సర్పావాసః పశ్చాద్యదా కదంబస్య దక్షిణేన జలమ్,
పరతోహస్తత్రితయాత్షడ్భిః పురుషై స్తురీయోంశైః ౩౮
కౌబేరీ చాత్ర సిరా వహతి జలం లోహగంధిచాక్షోభ్యమ్,
కనకనిభో మండూకస్సార్ధనరె తత్ర మృద్భవేత్పీతా. ౩౯

తా. జలహీన ప్రదేశములలో కడిమిచెట్టునకు పడమట పుట్టయున్నచో దానికి మూడు మూరల దూరములో అయిదుముప్పాతిక పురుష ప్రమాణము లోతున ఉత్తరమునుండి పారుచుండు కౌబేరీ అను జలనాడి ఉండును. జలము సమృద్ధిగయున్నను, యినుము వాసనగ యుండును. ఒకటిన్నర పురుషప్రమాణములోతున ధగధగ మెఱయుచుండు బంగారు కాంతిగల కప్పయు, దానిక్రింద పచ్చనిమట్టియు ఉండును.



శ్లో. భవతి హి కదంబభూజా ద్యామ్యేహస్తత్రయేజలం షడ్భిః.

తా॥ జలహీన ప్రదేశములో కడిమిచెట్టు ఉండినచో దానికి దక్షిణమున మూడు మూరలదూరములో ఆఱు పురుష ప్రమాణములులోతున మధురజలముగల నాడి దొరుకును.

శ్లో. వల్మీకసంవృతో యది తాళో వా భవతి నాళికేరో వా,
పశ్చాత్షడ్భిర్హస్తైర్నరై శ్చతుర్భిస్సిరా యామ్యా. 40

తా॥ జలములేని ప్రదేశములలో తాటిచెట్టుకైనను, కొబ్బరి చెట్టుకైనను పుట్ట చుట్టుకొనియున్న దానికి పడమర దిశలో ఆరుమూరల దూరములో నాలుగు పురుషప్రమాణములు లోతు వరకు త్రవ్విన అక్కడ దక్షిణమునుండి ప్రవహించుచుండు యామ్య అను పేరుగల జలనాడి యుండును.

శ్లో. యామ్యేన నారికేళాదహినిలయశ్చే దుదగ్జలం వాచ్యమ్,
సప్తపరిత్యజ్య కరాన్ఖాత్వా పురుషాన్జలం పంచ. 41.
కర్బురకోహిః పురుషే కృష్ణామృత్పుటభిదపిచ పాషాణః,
శ్వేతామృత్పశ్చిమతస్సిరా తత శ్చోత్తరా భవతి. 42

తా॥ జలము దొరకని ప్రదేశములో కొబ్బరి చెట్టు ఉన్నయెడల. దానికి దక్షిణమున పుట్టయున్నచో, దానికిపదుమూరల దూరములో అయిదు పురుష ప్రమాణములు లోతున జలనాడి ఉండును. అందొక పురుష ప్రమాణము లోతులో విచిత్ర వర్ణముగ నుండు కప్పయు. దానిక్రింద నల్లని మట్టియు, దానిక్రింద ఆయుధములతో పగలగొట్టుటకు వీలు అయిన ఱాయియు

దాని క్రింద పడమరనుండి ప్రవహించు చుండు జలనాడియు, దాని క్రింద ఉత్తర దిశనుండి ప్రవహించు చుండు మరియొక జలనాడియు దొరకును.

శ్లో. అశ్మంతకస్య వామే బదరీ వా దృశ్యతే హినిల యోవా,
పడ్భి రుదక్తస్య కరై స్సార్ధే పురుషత్రయే తోయమ్. 43
కూర్మః ప్రథమే పురుషే పాషాణో ధూసర స్ససికతా
మృత్, అదౌ సిరాచ యామ్యా పూర్వోత్తరతో
ద్వితీయా చ. 44

తా॥ నీరులేని తావులలో జువ్విచెట్టు ఉన్న యెడల, దానికి ఉత్తరముగ రేగు చెట్టు అయినను, పుట్ట అయినను ఉన్నచో దానికి ఉత్తరముగ ఆరుమూరల దూరములో మూడున్నర పురుష ప్రమాణముల లోతున జలనాడియుండును. అందొక పురుష ప్రమాణములోతులోనే తాబేలును, దానిక్రింద ధూమ్రవర్ణముగల పాషాణమును, దానిక్రింద యిసుక కలసినమన్నును దానిక్రింద దక్షిణ దిశనుండి ప్రవహించుచుండు జలనాడి యుండును.

శ్లో. వామేన హరిద్రతరో ర్వల్మీకశ్చేజ్జలం తతఃపూర్వే, హస్త
త్రితయే పురుషైస్సత్ర్యంశైః పంచభి ర్భవతి. 45. నీలో
భుజంగః పురుషే మృత్పీతామరకతోపమశ్చాశ్మా, కృష్ణా
భూః ప్రథమం వారుణీ సిరా దక్షిణాదాన్యా.

తా॥ నిర్జల ప్రదేశములలో మ్రాని పసుపుచెట్టు ఉన్నచో దానికి ఉత్తరమున పుట్టయుండిన, దానికి తూర్పున మూడు



మూరల దూరములో అయిదు ముప్పాతిక పురుష ప్రమాణము లోతువరకు త్రవ్విన జలనాడి దొరకును. అందే ఒక పురుష ప్రమాణము లోతులో నల్లని పామును, దానిక్రింద మరకతమణి వంటి ప్రకాశముగల ఱాయియు, దాని దిగువ నల్లని మట్టియు, దాని క్రింద పశ్చిమమునుండి ప్రవహించు చుండు వారుణియను పేరు గల జలనాడియు, దాని క్రింద భాగమున దక్షిణమునుండి ప్రవహించు చుండు యామ్యయను పేరుగల మరియొకనాడియు యుండును.

శ్లో. జలరహితే దేశేచేద్దృశ్యంతే నూపజాని చిహ్నాని, వీరణ
దూర్వామృధవశ్చ యత్ర తస్మిన్ జలం పురుషే, 47

తా॥ జలములేని ప్రదేశములలో ఊట భూముల చిహ్నములైన నీటి ఒడ్డున యుండు కోమలములైన గఱికయు, విడవలియు, పచ్చనిచెట్లు మొదలగునవి యున్నచో అచ్చట ఒక పురుష ప్రమాణము లోతులో చక్కని జలనాడి యుండునని గ్రహించ వలయును.

శ్లో, భార్గీ త్రివృతా దంతీ సూకరపాదీ చ లక్ష్మణా చైవ,
నవమాలికా చ యాదితో యం యామ్యే త్రిభిః
పురుషైః.

తా॥ నిర్జల భూములలో గంటుబారంగి చెట్టు, తెల్లతెగడ చెట్టు, దంతిచెట్టు, దూలగొండి మొక్కలు, పెలుగుతీగె, విరజాజి నేల తాడిచెట్టు, అడవిమెల్లచెట్టు, మొదలగునవి యున్నచో వానికి దక్షిణముగ మూడు మూరల దూరములో, మూడు పురుషల ప్రమాణము లోతుగ త్రవ్విన జలనాడి యుండును.

శ్లో. స్నిగ్ధాః ప్రలంబశాఖా వామనవిటపద్రుమాస్స మీపజలాః,
సుషిరా జర్ఝరపత్రా రూక్షాశ్చ జలేనసంత్యక్తాః. 48.
తిల కామ్లాతక వారణభల్లాతక బిల్వతిందు కాఁకోలాః,
పిండారశిరీషార్జు నకల్మాషక వంజుళాతిబలాః. 50.
ఏతేయది వల్మీకై స్సుస్నిగ్ధైః పరివృతస్తోయమ్,హస్తైస్త్రిభి
రుత్తరత శ్చతుర్భిరర్ధేన చ నరేణ. 51

తా॥ నీరులేని ప్రదేశములలో వ్రేలాడుచుండు కొమ్మలుగల వృక్షమున్నను, పొట్టిగయుండు కొమ్మలుగలవృక్షమున్నను అచట జలముండునని తెలియవలయును మరియుబొట్టుగచెట్టు. అంబాళపుచెట్టు, ఏనుగచెట్టు, జీడిచెట్టు, మారేడు చెట్టు, తీండుక చెట్టు. ఉలిమిచెట్టు, తుముక ముంగచెట్టు, ప్రబ్బలి, ఊడుగచెట్టు, సింకారపు చెట్టు, దిరిసెన చెట్టు, మద్ది చెట్టు, కల్మాషక చెట్టు, ఉబ్బ చెట్టు. చిట్టాముదము చెట్టు; మొదలగు చెట్లలో ఏదేని ఒకచెట్టు పుట్టతో చుట్టబడి యున్నచో, దానికి ఉత్తర దిక్కున మూడుమూరల దూరములో నాలుగున్నరపురుషుల ప్రమాణము లోతున త్రవ్విన జలనాడి దొరకునని తెలియవలయును.

శ్లో. అతృణేసతృణా యస్మిన్ సతృణే తృణవర్జితా మహీ యత్ర.
తస్మి న్సిరాపదిష్టా వక్తవ్యం వాధనం తస్మిన్. 52

తా॥ జలములేని ప్రదేశములో ఒక చోట గడ్డిమొలచి యుండి ఒక చోట మొలవకుండినను, ఎక్కడను గడ్డిమొలచి యుండక! ఒక చోటమాత్రము, దట్టముగ మొలచియున్నను అట్టి తావులో జలనాడియైనను, ధనమైనను యుండును.



శ్లో. కంటకతరూణాం మధ్యేవ్యత్యాసేంభస్త్రిభిః కరైఃపశ్చాత్,
ఖాత్వా పురుషే తోయం త్రిభాగయుక్తే ధనంవాస్యాత్.53

తా॥ జలములేని ప్రదేశములో ఒక చోటముండ్లజాతి చెట్లు దట్టముగాయుండి,దానిమధ్య ఒక ముండ్లులేని జాతికిచెందిన ఒక చెట్టుయున్నచో, దానికి పడమరగ మూడు మూరల దూరములో ఒకటిముప్పాతిక పురుష ప్రమాణములోతులో జలము యుండును. ఆ విధముగ ముండ్లులేని చెట్లు ఉండుచోట ముండ్లచెట్లుఉన్నను అక్కడ ధనమైనను, జలమైననుయుండును,

శ్లో. నదతి మహీ గంభీరం యస్మింశ్చరణాహతాజలం తస్మిన్,
సార్ధైస్త్రిభిర్మనుష్యైః కౌబేరీ తత్రచసిరాస్యాత్. 54

తా॥ జలములేని భూమియందు నడచు నప్పుడు గంభీరమైన శబ్దము కలుగుచుండునో, అక్కడ మూడున్నర పురుష ప్రమాణముల లోతున ఉత్తర దిశనుండి ప్రవహించుచుండు కాబేరి యను జలనాడి ఉండును.

శ్లో. వృక్షస్యైకాశాఖా యది వినతా భవతి పాండురావాస్యాత్,
విజ్ఞాతవ్యం శాఖాతలే జలం త్రిపురుషం ఖాత్వా. 55

తా॥ జలము దొగకని భూ ప్రదేశమున గొప్ప వృక్షమొకటి యథా ప్రకారముగ కొమ్మలుతో యుండి, ఆ కొమ్మలలో ఒక కొమ్మనేల మీదకు వంగి యున్నను లేదా తెల్లగ యున్నను, ఆ కొమ్మ క్రింద మూడు పురుషుల ప్రమాణము లోతున జల ముండునని తెలియ వలయును.

శ్లో. కిసలయఫలకుసుమవికారో యది పూర్వేసిరాత్రిభి ర్హస్తే,
భవతి పురుషైశ్చతుర్భిః పాషాణో ధః క్షితిః పీతా. 56

తా॥ ఏ వృక్షమైనను దాని సహజ స్వభావము కలిగి ఉండక, దాని చిగుళ్ళు, ఫలములు, పుష్పములు, వర్ణము వేరుగా యున్నచో ఆ చెట్టునకు తూర్పున మూఢ మూరల దూరములో నాలుగు పురుష ప్రమాణములు లోతున జలముండును. మరియు అక్కడ ఊాయియు, తెల్లని మట్టియుఉండును.

శ్లో. యది కటంకారికా కంటకైర్వినా దృశ్యతేసితైః కుసుమైః,
తస్యాస్తలేంబు వాచ్యం త్రిభిర్నరైరర్ధ పురుషే చ. 57

తా॥ జలములేని ప్రదేశములలో నాకుడు చెట్లు, ముఃక యీ వృక్షములు ముండ్లు లేక తెల్లని పువ్వులు పూచుచున్నచో దాని క్రిందే మూడున్నర పురుష ప్రమాణము లోతున జలముండును.

శ్లో. ఖర్జూరీ ద్విశిరస్కా యత్ర భవే జ్జలవివర్జితే దేశే, తస్యాః,
పశ్చిమదేశే నిర్దేశ్యం త్రిపురుషే వారి. 58

తా॥ జలము లేని భూప్రదేశములలో రెండు తలలుతో ఖర్జూరపు చెట్టు, మొలచియున్నచో దానికిపశ్చిమమున మూడు మూరల దూరములో మూడు పురుషుల ప్రమాణము లోతున జలము ఉండును.

శ్లో. యది భవతి కర్ణికార స్సితకుసుమస్స్యాత్పలాశ వృక్షో వా,
సవ్యేన తత్ర హస్తత్రయేంబు పురుషత్రయే భవతి. 59

తా॥ నీరు దొరకని తావులలో తెల్లపువ్వులుగల కొండ గోగుచెట్టు అయినను, తెల్లపువ్వులు పూచు మోదుగచెట్టు అయినను యున్నచో దానికి దక్షిణమున మూడుమూరల దూరములో మూడు పురుష ప్రమాణము లోతున జలముండును.



శ్లో ఊష్మా యస్యాం ధాత్ర్యాం ధూమో వా తత్రవారి నర యుగ్మే, నిర్దేష్టవ్యా చ సిరా మహతా తోయ ప్రవాహేన. 60

తా॥ జలహీన ప్రదేశములలో ఎక్కడైనను ఒకచోట సదా ఉష్ణముగను, పొగయు నుండిన అక్కడ రెండు పురుషుల ప్రమాణములోతున మహా ప్రవాహముగల జలనాడియుండును.

శ్లో. యస్మి న్క్షేత్రోద్దేశే జాతం సస్యం వినాశ ముపయాతి,
స్నిగ్ధమతిపాండురం వా మహాసిరా నరయుగే తత్ర. 61

తా॥ ఏదైన ఒకచోట చుట్టును పైరు బాగుగ ఎదిగి, మధ్యలో ఒకచోట మాత్రము పైరుఎండిపోయి యున్నను, తెల్ల పారినట్లున్నను, మిగుల కోమలముగ యున్నను, అక్కడ రెండు పురుష ప్రమాణము లోతున విశేష ప్రవాహముగల జలనాడి యుండును.

శ్లో. మరుదేశే భవతి సిరా యథాతథాతఃపరం వక్ష్యే, కంఠే
ఘూష్ట్రాణామివభూతలసంస్థితాస్సిరా యాంతి. 62

తా॥ మరుప్రదేశములలో నుండు జలనాడులను గురించి చెప్పెదను. చాల ఎత్తుగ ఉండు ఒంటె మెడకు జలములు ప్రసరించు విధముగ, మరు భూములలో జలనాడులు పైకిని, క్రిందకును ప్రవహించుచుండును.

శ్లో. పూర్వోత్తరేణ పీలో ర్యది వల్మీకో జలం భవతి పశ్చాత్,
ఉత్తరగమనా చసిరా విజ్ఞేయా పంచభిః పురుషైః. 63
చిహ్నం దర్దుర ఆదౌ మృత్కా పిలా తత్పరం భవే ద్ధరితా,
భవతి చ పురుషాధో శ్మాతస్య తలే వారి నిర్దేశ్యమ్, 64

తా॥ నీరు దొరకని మరుభూములలో కారుగోగుచెట్టునకు ఈశాన్యమున పుట్టయుండిన, ఆ పుట్టకు వాయవ్యమున అయిదు పురుషుల ప్రమాణము లోతున జలనాడి యుండును అందు మొదట కప్పయు, దాని క్రింద నల్లని మట్టియు, దానిక్రింద పచ్చని మట్టియు, దానిక్రింద ఒక పురుష ప్రమాణము తోతున రాయియు, దాని తరువాత జలనాడియు ఉండును.

శ్లో॥ పీలోరేవ ప్రాచ్యాం వల్మీకో తో ర్ధపంచమైర్హస్తైః, దిశి
యామ్యాయాం తోయం వక్తవ్యం సప్తభిః పురుషైః. 65
ప్రథమే పురుషేభుజగ స్సితాసితో హస్తమాత్రమూర్తిశ్చ,
దక్షిణతో వహతి సిరా సక్షారం భూరి పానీయమ్ 66

తా॥ మరుభూములలో అనగా నీరులేని తావులలో గోగు చెట్టునకు మొదలులో పుట్టయున్నచో దానికి దక్షిణమున అయిదున్నర మూరల దూరములో ఏడు పురుషుల ప్రమాణములోతులో జలనాడి యుండును. ఒక పురుష ప్రమాణము లోతులో ఒక మూర పొడవు గలిగిన తెలుపు నలుపు వర్ణములు గల సర్పము ఉండును. దాని క్రింద ఎన్నటికిని ఎండని ఒక జలనాడి దక్షిణ దిశనుండి ప్రవహించు చుండును, కాని ఆ నీరు సమృద్ధిగ యున్నను ఉప్పగ ఉండును.

శ్లో॥ ఉత్తరతశ్చ కరీరే అహేర్గృహం దక్షిణే జలం జ్ఞేయమ్,
దశభిః పురుషై ర్జ్ఞేయం పురుషే పీతోఽత్ర మండూకః. 67

తా॥ మరు భూములలో వెణుతురు చెట్టునకు ఉత్తరము, పుట్టయున్నచో దానికి మూడుమూరల దూరములో పదిపురుష



ప్రమాణములు లోతున దక్షిణ దిశనుండి ప్రవహించు జలనాడి యుండును. ఒక పురుష ప్రమాణము లోతున ఒక కప్ప కనబడును.

శ్లో॥ రోహీతకస్య పశ్చా దహివాసశ్చే త్త్రిభిః కరైర్యామ్యే,
ద్వాదశపురుషాన్ఖాత్వా సక్షారా పశ్చిమేవ సిరా. 68

తా॥ మరుభూములలో ములుమోదుగచెట్టు ఉన్నచో, దానికి పడమటి దిక్కున పుట్టయుండిన, దానికి దక్షిణమున మూడుమూరల దూరములో, పండ్రెండు పురుషుల ప్రమాణములోతున పశ్చిమ దిశనుండి ప్రవహించు ఉప్పు నీరుగల జలనాడి యుండును.

శ్లో॥ ఇంద్రతరోర్వల్మీకః ప్రాగ్దృశ్యః పశ్చిమే సిరా హస్తే,
ఖాత్వా చతుర్దశ నరాన్కపిలా గోధా నరే ప్రథమే. 69

తా॥ మరుభూములలో మద్దిచెట్టునకు తూర్పున పుట్ట యున్నచో, దానికి పశ్చిమమున ఒక దూరములో పదునాలుగు పురుషుల ప్రమాణము లోతున జల ఉండును. అక్కడ ఒక పురుష ప్రమాణము లోతున పశ్చిమము నుండి ప్రవహించు చుండు జల నాడియు, కపిల వర్ణము గల ఉడుమును ఉండును.

శ్లో॥ యది వా సువర్ణనామ్న స్తరో ర్భవే ద్వామతో భుజంగ
గృహమ్, హస్తద్వయేతు యామ్యే పంచదశనరావసా
నేంబు. 70. క్షారం పయోఽత్ర నకులో ద్విమానవే తామ్ర
సన్నిభశ్చాశ్మా, రక్తాచ భవతి వసుధా వహతి సిరా
దక్షిణా తత్ర. 71

తా॥ నీరు దొరకని ప్రదేశములలో ఉమ్మెత్త చెట్టు ఉండి దానికి ఉత్తర దిశయందు పుట్టయున్నచో, దానికి దక్షిణమున రెండు మూరల దూరములో పదిహేను పురుషుల ప్రమాణము లోతున, దక్షిణ దిశనుండి ప్రవహించు ఉప్పు నీటి జలనాడి ఉండును. అందు రెండు పురుషుల ప్రమాణము లోతున ముంగిసయు, దాని క్రింద ఎఱ్ఱని ఱాయియు, దానిక్రింద ఎర్రమట్టి, దాని క్రింద దక్షిణ దిశగా ప్రవహించుచుండు జలనాడి ఉండును.

శ్లో. బదరీరోహితవృక్షౌ సంపృక్తౌ చే ద్వినాపి వల్మీకమ్, హస్త
త్రయే తు పశ్చా త్షోడశభి ర్మానవై ర్భవతి. 72. సురసం
జలమాదౌ దక్షిణాసిరా ఉత్తరేణాన్యా, పిష్టనిభః పాషాణో
మృచ్ఛ్వేతా వృశ్చికో ర్ధనరే. 73

తా॥ మరుభూములలో (నీరుదొరకని భూములలో) ములు మోదుగ చెట్టును. రేగు చెట్టును కలసి యున్నచో, దానికి పశ్చిమమున మూడుమూరల దూరములో షోడశ పురుష ప్రమాణము లోతున, మంచి నీటి జల ఉండును. అక్కడనే అర్ధపురుష ప్రమాణము లోతున పిండి రాయియు, దాని క్రింద తెల్లని మట్టియు, దానిక్రింద తేలును, దానిక్రింద దక్షిణమునుండి ప్రవహించుచుండు మంచి నీటి జలయు, ఉత్తర దిశనుండి ప్రవహించు మఱియొక జల ఉండును.

శ్లో. సకరీరాచె ద్బదరీ త్రిభిః కరైః పశ్చిమేన తత్రాంభః,
అష్టాదశభిః పురుషైరైశానీ బహుజలాచ సిరా. 74



తా॥ మరుభూములలో వెణుతురు చెట్టును, రేగుచెట్టును కలసి ఉన్నచో దానికి పడమర దిక్కున మూడుమూరల దూరములో, పదునెనిమిది పురుషుల ప్రమాణములోతున ఈశాన్యము నుండి ప్రవహించు జలనాడి ఒకటి వేగముగ ప్రవహించుచుండును,

శ్లో. సపల రాచే ద్బదరీ హస్తత్రయసమ్మితే దిశి ప్రాచ్యామ్,
వింశత్యాపురుషాణామశోష్యమంభోఽత్ర సక్షారమ్. 75

తా॥ మరుభూములలో మోదుగచెట్టును, రేగుచెట్టును కలిసియుండిన దానికి తూర్పున మూడుమూరల దూరములో యిరువది పురుషుల ప్రమాణములోతున అశోష్యమగు ఉప్పు నీటి జల ఉండును.

శ్లో. కకుభకరీరావేకత్ర సంయుతౌ వా కకుభబిల్వౌవా,
హస్తత్రయే తు పశ్చాద్భవేన్నరైః పంచ వింశత్యా. 76

తా॥ మరుభూములలో మద్దిచెట్టును, వెణుతురు చెట్టును, కలసియున్నను లేదా మద్దిచెట్టును, బిల్వచెట్టును కలసియున్నను దానికి పశ్చిమమున మూడుమూరల దూరములో యిరువది ఐదు పురుషుల ప్రమాణములోతు త్రవ్విన జలనాడి ఉండును.

శ్లో. వల్మీకమూర్ధని యదా దూర్వా చ కుశాశ్చ పాండరా
స్సంతి, కూపోమధ్యేదేయో జలమత్ర నరైకవింశత్యా, 77

తా॥ నీరు దొరకని మరు భూములలో పుట్టపై దర్భగాని, గఱిక గాని మొలచి తెల్లపాఱియుండిన, అక్కడ యిరువది యొక్క పురుషుల ప్రమాణము లోతున జల యుండును.

శ్లో. భూమిః కదంబకయుతా వల్మీకో దృశ్యతే యదా దూర్వా,
హస్తద్వయేన యామ్యే నరైర్జలం పంచవింశత్యా 78

తా॥ కడిమిచెట్టు మొదలులో పుట్టయుండిన దానికి తూర్పున రెండుమూరల దూరములో యిరువది యైదుపురుషుల ప్రమాణము లోతున దక్షిణదిశనుండి ప్రవహించు జలనాడి ఉండును.

శ్లో. వల్మీకత్రయమధ్యే రోహితకః పాదపో భవేద్యత్ర, భవతి చ
నానావృక్షైః త్రిభిర్జలం తత్ర నిర్దేశ్యమ్, హస్తచతుష్కే
నస్యాత్షోడశభిశ్చాంగులైరుదగ్వారి, చత్వారింశత్పురుషా
న్ఖాత్వాథాశ్మాసిరా భవతి. 80

తా॥ మూడు పుట్టల మధ్యమున మోదుగ చెట్టు ఉండి, దాని చుట్టును మూడు వేఱువేఱు జాతులకు చెందిన వృక్షము లున్నను లేక మోదుగ చెట్టునకు యితర చెట్లయినను చుట్టుకొని యున్నచో, ఆ మోదుగ చెటునకు ఉత్తర దిశలో నాలుగు మూరల పదియారు అంగుళముల దూరములో నలభై పురుషుల ప్రమాణములోతున ఒక ఱాయియు, దానిక్రింద ఉత్తర దిశ నుండి ప్రవహించుచుండు జలనాడియు ఉండును.

శ్లో. గ్రంథిప్రచురా యస్మిఞ్ఛమీ భవేదుత్తరేణ వల్మీకాత్,
పశ్చాత్పంచకరాంతే శతార్ధసంఖ్యైర్నరైస్సలిలమ్. 81

తా॥ మరుభూములలో పుట్టకు ఉత్తరమున విశేషముగ ముండ్లుగల జమ్మిచెటు ఉన్నచో, ఆ చెట్టునకు పడమర దిక్కున అయిదు మూరల దూరములో యేబది పురుషుల ప్రమాణము లోతున జలనాడి ఉండును.



శ్లో. ఏకస్థాః పంచ యదా వల్మీకా మధ్యతో భవేచ్ఛ్వేతా,
తస్మిన్ సిరా ప్రదిష్టా నరషష్ట్యా పంచ వర్జియా. 82

తా॥ మరుభూములలో నాలుగు పుట్టలు ఏకముగయుండి నప్పుడు. వాటి మధ్య ఒక తెల్లని పుట్ట ఉన్నయెడల, అక్కడ యాభై ఐయిదు పురుషుల ప్రమాణములు లోతున జలనాడి ఉండును.

శ్లో. సపలాశా యత్ర శమీ పశ్చిమభాగేంబుమానవైష్షష్ట్యా,
అర్ధనరే తు ప్రథమం సవాలుకా పీతమృత్పరతః. 83

తా॥ మరుభూములలో అనగా నీరు దొరకని ప్రదేశములలో, శేగు చెట్టు, మోదుగ చెట్టు కలసి యున్నయెడల, దానికి పశ్చిమమున అరువది పురుషుల ప్రమాణము లోతున జలనాడి ఉండును. అక్కడ అర్ధపురుష ప్రమాణము లోతున యిసుకయు పచ్చని మట్టియు గాన్పించును.

శ్లో. వల్మీకేనతు పరతో శ్వేతో రోహితకో భవేద్యస్మిన్,
పూర్వేతు హస్తమాత్రే సప్తత్యా మానవై రంభః. 84

తా॥ నిర్జల ప్రదేశములలో పుట్ట ఉండి దానికి పశ్చిమమున ములు మోదుగ చెట్టు ఉన్నచో దానికి తూర్పున ఒకమూర దూరములో డబ్భై పురుషుల ప్రమాణము లోతున జలముండును.

శ్లో. శ్వేతాకంటకబహులా యత్ర శమీ దక్షిణేన తత్ర పయః,
నరపంచకసంయుతయా సప్తత్యాహిర్నరార్ధే చ. 85

తా॥ మరుభూములలో ఎక్కడైనను విశేషముగ ముండ్లు గల జమ్మిచెట్టు ఉన్నచో, దానికి దక్షిణమున అయిదు మూరల దూరములో డబ్బైభ అయిదు పురుషుల ప్రమాణము లోతున జల ముండును. అక్కడ అర్ధపురుష ప్రమాణములోతులో ఒక సర్ప ముండును.

శ్లో. మరుదేశే యచ్చిహ్నం నజాంగలే తేన వారినిర్దేశ్యమ్,
బంబూవేతసయోగే యత్పురుషాస్తే మరౌ ద్విగుణాః. 86

తా॥ మరు భూములలో యింతవరకు చెప్పబడిన గుర్తులు కొండారణ్య ప్రదేశములలో ఉన్నచో, అక్కడ అనగా మరు భూములలో చెప్పబడిన లోతునకు కొండారణ్యములలో రెట్టింపు లోతున జల నాడులుండునని తెలియ వలయును.

శ్లో జంబూ త్రివృతా మూర్వా శిశుమారి శారిబా శివా శ్యామా,
వీరుధయో వారాహి జ్యోతిష్మతీగరుడవేగా చ. 87
సూకరికమాషపర్ణ్యౌ వ్యాఘ్రపదా శ్చేతియద్యహే ర్నిలయే
వల్మీకా దుత్తరతస్త్రిభిః కరై స్త్రిపురుషే తోయమ్, 88

తా॥ నేరేడు, తెల్లతెగడ, చాగ, సుగంధిపాల, ఉసిరిక, నల్లతెగడ, పాచితీగె, వెలుతురు, వరాహక్రాంతి, కారుమినుములు మొదలగు వృక్షములును, గుల్మములు, లతలు, పుట్టకు నికటమున నున్నచో ఆ పుట్టకు ఉత్తరమున మూడుమూరల దూరములో మూడు పురుషుల ప్రమాణములలోతున జలనాడి ఉండును.

శ్లో. ఏతదనూపేజాంగలభూమౌ యదిపంచభిః పురుషైః
ఏతై రేవ నిమిత్తైర్మరుదేశే సప్తభిః కథయేత్. 89



తా॥ ఇదివరలో చెప్పబడిన నిర్జల ప్రదేశములలో అయిదు పురుషుల ప్రమాణము లోతునను. కొండారణ్య భూములలో ఏడు పురుషుల ప్రమాణము లోతునను జలనాడు లుండునని తెలియవలయును.

శ్లో. ఏకనిభా యత్ర మహీ తృణతరువల్మీకగుల్మపరిహీనా,
తస్యాం యత్ర వికారో భవతి ధరిత్ర్యాం జలం తత్ర. 90

తా॥ నీరు దొరకని ప్రదేశములలో ఒకే రంగుగల భూమి యందు తృణములు, వృక్షములు, పుట్టలు, పొదలు మొదలగునవి లేనిచో అక్కడ ఏదైన ఒక వికారము, అస్వభావిక విషయము కనబడిన, ఆ ప్రదేశమున జలనాడి యున్నదని గ్రహించ వలయును.

శ్లో. యత్రస్నిగ్ధానిమ్నా సవాలుకా సానునాదినీ వా స్యాత్,
తత్రార్ధపఞ్చకమితే జలం భవేత్పంచభిర్యది వా. 81

తా. మెత్తని మట్టిగల భూమియు, పల్లముగనుండునదియు నిసుకతో యుండునట్టియు, కాలితో తన్నినప్పుడు గంభీరమైన ధ్వనియిచ్చు నట్టియు, తావులలో అయిదు పురుషల ప్రమాణ ములలోతు త్రవ్విన జలనాడి యుండును.

శ్లో. స్నిగ్ధతరూణాం యామ్యే నరైశ్చతుర్భి ర్జలం ప్రభూతంచ,
తరుగహనే వా వికృతో యస్తస్మాత్తద్వదేవ వదేత్, 92

తా॥ మరు భూములలో మనోహరమైన వృక్షము లున్నచో, ఆ చోటునకు దక్షిణమున నాలుగు పురుషుల ప్రమాణము లోతు త్రవ్విన జలముండును. మరియు వికారముగనుండు

వృక్షములు ఎక్కడైనను ఒకచోట గుంపుగా నుండిన అక్కడ ఒక మనోహరమైన వృక్షము ఉన్నచో దక్షిణమున నాలుగు పురుషుల ప్రమాణము లోతులో జలముండును.

శ్లో. కంటకతరూణాం యామ్యే నరైశ్చతుర్భిర్జలం ప్రభూతం
చ, నమతే యత్ర ధరిత్రీ పార్ద్రే పురుషేంబుజాంగ
లానూపే. 93

తా॥ మరుభూమిలో ఎక్కడైనను ముండ్ల చెట్టుఉన్నచో దానికి దక్షిణముగ నాలుగు పురుష ప్రమాణము లోతున జలనాడి ఉండును. పల్లపు భూములలో ఒకటిన్నర పురుష ప్రమాణము లోతున జలనాడి యుండును.

శ్లో. కీటాయత్ర విహీనా నిలయే బహవోంబుతత్రాపి, నమతే
యద్యపి చరణాక్రాంతా భూమిర్జలం తురీయే స్యాత్. 94

తా॥ పురుగులు లేని భూప్రదేశములో, నడచునప్పుడు భూమిపై అడుగుల జాడలు పడినచో, అక్కడ నాలుగు పురుషుల లోతున అశోష్యమగు జలముండును.

శ్లో. ఉష్ణదినే యది శీతో శీతోష్ణాంభ స్త్రిభిర్నరైస్సార్ధైః,
ఐంద్రధనుర్మత్స్యోవా వల్మీకోవాచతుర్హస్తాత్ 95

తా॥ ఏ తావున శీతకాలమున ఉష్ణముగను, వేసవికాలమున శీతలముగను ఉండునో, ఆ ప్రదేశమున, ఇంద్రధనస్సు గాని మత్స్యముగాని, వల్మీకముగాని యున్నచో, దానికి నాలుగు మూరల దూరములో మూడున్నర పురుషుల ప్రమాణము లోతున బలముండును.



శ్లో. వల్మీకానాం పఙ్క్త్యాం యద్యేకో భ్యుచ్ఛ్రితస్సిరా తదధః,
శుష్యతి న రోహతే వా సస్యం యస్యాం చ తత్రాంభః. 96

తా॥ కొన్ని చిన్న పుట్టలమధ్య ఒక పెద్ద పుట్టయున్న. దానిక్రింద జలనాడి ఉండును. కొన్నివృక్షముల మధ్య నున్న ఒక వృక్షము ఎండిపోయియున్నను, లేదా అక్కడ ఏ వృక్షము మొలవక యున్నను, పైరు ఉన్న తావులలో మధ్యనున్న పైరు ఎండి పోయినను దాని క్రింద జలముండునని తెలియవలయును.

శ్లో. న్యగ్రోధఫలాశోదుంబరైస్సమేతైస్త్రిభిర్జలం తదధః,
వటపిప్పలసమవాయే తద్వద్వాచ్యం సిరాచోదక్. 97

తా॥ ఎక్కడ మఱ్ఱిచెట్టు, మోదుగచెట్టు, అత్తిచెట్టు ఒకటిగ కలసియుండునో, ఆ ప్రదేశములో త్రవ్విన జలముండును, మఱ్ఱిచెట్టు, రావిచెట్టు కలసియున్న ప్రదేశములో త్రవ్విన ఉత్తర దిశనుండి ప్రవహించు జలనాడి లభించును.

శ్లో. సారస్వతేన మునినా జలార్గళం యత్కృతం తదవలోక్య,
ఆర్యాభిః కృతమేతద్వృత్తైరపిమానవం వక్ష్యే. 98

తా॥ ఇంతవరకు సారస్వత మహామునిచే చెప్పబడిన జలార్గళ శాస్త్రమును చెప్పితిని, ఇక మనువుచే చెప్పబడిన జలార్గళ శాస్త్రమును మెరింగించెదను.

శ్లో, స్నిగ్ధా యతః పాదపగుల్మవల్ల్యో నిశ్ఛిద్రపత్రాశ్చ తతస్సి
రాస్తి, పద్మక్షుశీరకుశాస్సగుంద్రాః కాశాఃకుశావా నళి
కానళో వా. 99. ఖర్జూర జమ్బ్వర్జున వేతసాస్స్యుక్షీరాన్వి
తావాద్రుమగుల్మవల్ల్యః, ఛత్రేభనాగాశ్శతపత్ర నీపాస్స్య

ర్న క్తమాలాశ్చ ససిందువారాః. 100, విభీతకో వా మద
యంతికావా యత్రా స్తితస్మిన్పురుషత్ర యేంభః, స్యాత్ప
ర్వతస్యోపరి పర్వతోన్య స్తత్రా పిమూలే పురుషత్ర
యేంభః. 101

తా॥ మనోహరములైన వృక్షములు, పొదలు, తీగలు, కొమ్మలు ఆకులు దట్టముగయున్న చెట్లు ఉండుచోట జలనాడి ఉండును. నేలతామర, నీరుగొలిమిడి, వట్టివేరు, పేరింకణము, గుండురెల్లు, దర్భ, తుంగ, ఒంటె కసుపు, ఖర్జూరము, నేరేడు, మద్ది, నీరు ప్రబ్బలి, పాలచెట్టు, పాలతీగలు. గొడుగు కసువు, నాగదంతిచెట్టు, తామర, కడపచెటు, కానుగ, వావిలి, తాండ్ర, మంగచెటు, మొదలగు చెట్లు పచ్చగనుండు ప్రదేశములలోను, కొండమీద కొండయున్న తావులందును మూడుపురుల ప్రమాణములోతున జలముండును.

శ్లో. యా మౌంజికైః కాశకుశైశ్చ యుక్తా నీలా చ మృద్యత్ర
పశర్కరా చ, తస్యాంప్రభూతం సురసం చ తోయం
కృష్ణా థవా యత్ర చ రక్త మృద్వా. 102

తా॥ ముంజగడ్డి, రెల్లు, కుశలు. సున్నపురాళ్ళతో కలసి యున్న నల్లమట్టి, నల్లమట్టి, ఎఱ్ఱిమట్టి వీనిలో దేనితో నైనను కలసియున్న భూమిలో దివ్యోదకముతో కూడియున్న జల నాడి యుండును.

శ్లో. సశర్కరా తామ్రమహీకషాయం క్షారం ధరిత్రీ కపిలా
కరోతి, ఆపాండురాయాం లవణం ప్రదిష్ట మిష్టం పయో
నీలవసుంధరాయామ్. 103



తా॥ సున్నపు రాళ్ళతో కలసి ఎఱ్ఱగా యుండు భూమిలో జలములు వగరుగను, నల్లని భూమియందలి జలము కారముగను, ఉప్పగను; తెల్లని భూమియందలి నీరు కొంచము ఉప్పగను కపిల వర్ణము గల భూమిలో జలము అతి మధురముగనుండును.

శ్లో. శాకాశ్వకర్ణార్జునబిల్వసర్జా శ్శ్రీపర్ణ్యరిష్టాధవశింశుపాశ్చ,
ఛిద్రైశ్చ పర్ణై ర్ద్రుమగుల్మవల్ల్యో రూక్షాశ్చ దూరేంబు
నివేదయంతి. 104

తా॥ టేకు, మద్ది, వంకమద్ది, మారేడు, నెల్లి, గుమ్ముడు, వేప, తెల్లవుల్లి, ధనము, యిరుగుడు, తిప్పతీగ, పొన్నగంటి మొదలగు వృక్షములుండు తావులందును, జీర్ణములైన ఆకులు గల వృక్షములుండు చోటులందును, జలనాడులు ఉండవనియు ఒక వేళ ఉండినను త్రవ్వుటకు చాల లోతుగ నుండునట్లు యెరుంగ వలయును.

శ్లో. సూర్యాగ్ని భస్మోష్ట్ర ఖరానువర్ణా యానిర్జలాసా వసుధా
ప్రదిష్టా, రక్తాంకురాః క్షీరయుతాః కరీరా రక్తాధరా
చేజ్జలా మశ్మనో ధః. 105

తా॥ ఉదయ సూర్యుని కాంతి, అగ్ని, భస్మము, ఒంటె, గాడెద వీటి వర్ణముగల భూములలో జలము ఉండదని తెలియ వలయును, ఎఱ్ఱగా నుండు ప్రదేశములో ఎఱ్ఱని చిగుళ్ళు పాలు కలిగియున్న వెణుతురు చెటు ఉన్నచో అక్కడ త్రవ్విన మొదట పాషాణము కనబడి తరువాత దానిక్రింద జలనాడి గాన్పించుననీ తెలియ వలయును.

శ్లో. వైడూర్యముద్గాంబుదమేచకాభా పాకాన్ముఖో దుంబర
సన్నిభా వా, భృంగాంజనాభా కపిలాథ వాయా జ్ఞేయా
శిలాభూరిసమీపతోయా

తా॥ వైడూర్యము, పెసలు, మేఘము, దోర అత్తికాయ నలుపు, కపిలవర్ణము, తుమ్మెద, కాటుకవంటి వర్ణముగల రాళ్ళుండునో అక్కడ కొంచెములోతు మాత్రమే త్రవ్విన సమృద్ధిగ నీరువచ్చు జలనాడులుండును.

శ్లో. పారావతక్షౌద్రఘృతోపమావా క్షౌమస్యవస్త్రస్య చ
తుల్యవర్ణా, యాసోమపల్ల్యాశ్చ సమానరూపా సాప్యాశు
తోయం కురుతే క్షయంచ. 107

తా॥ పాపురపుపిట్ట, తేనె, నెయ్యి, ధవళవస్త్రము, తిప్ప తీగల వంటి వర్ణముగల రాళ్ళుండు తావులలో త్రవ్విన అశోష్యమైన జలము లభించును.

శ్లో. తామ్రైస్సమేతా పృషతైర్విచిత్రై రాపాండు భస్మోష్ట్ర
ఖరానురూపా, భృంగోప మాంగుష్ఠికపుష్పికావా
సూర్యాగ్నివర్ణాచ శిలా వితోయా 108

తా॥ ఎఱ్ఱని చుక్కలు, అనేక వర్ణములు, తెలుపు, బూడిద, గాడిద వర్ణములును, సూర్యుడు, అగ్నివంటి వర్ణములు గల రాళ్లుండు చోటులందు జలముండదని తెలియ వలయును.

శ్లో. చన్ద్రాతపస్ఫటికమౌక్తిక హేమరూపాయాశ్చేంద్రనీలమణి
హింగులుకాంజనాభాః, సూర్యోదయాంశుహరితాళ
నిభాశ్చ యా స్స్యుస్తా శ్శోభనా మునివచోత్ర సువృత్త
మేతత్. 109



తా॥ వెన్నెల, స్ఫటికము, ముత్యములు, బంగారు, వెండి, నీల మణులు, ఇంగువ, బాలభాస్కరుని కిరణములు, హరిదళము వంటి రంగులుగల రాళ్లుండు చోటులలో జలనాడులుండునని తెలియ వలయును.

శ్లో. ఏతా హ్యభేద్యాశ్చ శిలా శ్శివాశ్చ యక్షైశ్చ నాగైశ్చ
సదాభిజుష్టాః, యేషాంచ రాష్ట్రేషు భవంతి రాజ్ఞాం
తేషా మవృష్టి ర్న భవే త్కదాచిత్. 110

తా॥ పైన చెప్పబడిన పాషాణములు, మంగళకరములును శుభ కరము లైనవి యగుటచే యక్షుల చేతను. నాగులచేతను సేవింపబడు చుండునవియు, భేదించుటకు సాధ్యమైనవిగను ఉండుటచే, యివి ఎక్కడ ఉండునో, ఆ రాజ్యమున అనావృష్టి, అతివృష్టులు లేక సౌఖ్యదాయకముగ నుండును.

—: రాళ్ళు పగులగొట్టు విధానములు :—

శ్లో. భేదం యదా నైతి శిలా తదానీం పాలాశకాష్ఠై స్సహ
తిందుకానామ్, ప్రజ్వాలయిత్వా నలమగ్నివర్ణా సుధాంబు
సిక్తా ప్రవిదారమేతి. 111

తా॥ బావులు, నడబావులు, తటాకములు మొదలగు జలాశయములు నిర్మించునప్పుడు, పెద్దరాతి బండలు అడ్డముగ యున్నచో, వాటిని పగుల గొట్టు విధానములు కూడ యీ గ్రంథములో చెప్పబడి యున్నది. అట్టి రాళ్ళపై మోదుగ కట్టెలను, తుమికి కట్టెలను పేర్చి అగ్ని పెట్టి యెర్రగ అగునట్లు

మంటచేసీ, తరువాత సున్నపు నీళ్ళు బాగుగ ఱాతిపై జల్లిన ఆ పాషాణములు బ్రద్దలగును.

శ్లో. తోయం శ్రితం మోక్షకభస్మనా వా యత్సప్త కృత్వః పరి
షేచనం తత్, కార్యం శరక్షారయుత శిలాయాః ప్రస్ఫో
టనం వహ్నివిదాహితాయాః. 112

తా॥ పైన చెప్పబడిన విధముగ, మోదుగకట్టెలు, తుమిగ కట్టెలతో రాళ్ళు ఎర్రగ అగునటు కాల్చి మొక్కపుచెట్టు కట్టెల భస్మమును గాని, దర్భల భస్మముగాని నీటిలో వైచి చక్కగ కాచి ఆ కాచిన నీటిని పాషాణములపై ఏడుమారులు చల్లిన అవి పగిలి బ్రద్దలగును.

శ్లో. తక్రకాంజికసురా స్సకులుత్థా యోజితాని బదరాణి చ
తస్మిన్, సప్తరాత్రముషితాన్యభితప్తాం దారయంతిహి
శిలాం పరిషేకైః. 113

తా॥ నీటిలో మజ్జిగ, కలి, కలు, ఉలవలు, రేగు కాయలు. కలిపి బాగుగ కాచి పాషాణములపై బోసి ఏడురోజులు యిగర బెట్టినచో ఎట్టి పాషాణములైనను పగులును.

శ్లో. నైంబం పత్రం త్వక్చ నాళం తిలానాం సాపామార్గం
తిందుకం స్యాద్గుడూచీ, గోమూత్రేణ క్వాథితః క్షార
ఏషాం షట్కృత్వోఽత్ర స్తాపితో భిద్యతే శ్మా. 114

తా॥ వేపాకు, వేపపట్ట, నువ్వుల కాడలు, ఉత్తరేణి, తుమికిపట్ట, తిప్ప తీగ వీనిని బాగుగ భస్మము చేసి గోవు



మూత్రములో వేసి, ఉడకబెట్టి, దానిని ఱాళ్లపై పోసి ఆరు రోజులు ఊరబెట్టిన ఆ రాళ్లు పగులును.

శ్లో. అర్కం పయోహ్యుడు విషాణమషీసమేతం పారావతా
ఖుశకృతా చ యుతం ప్రలేపః, టంకస్య తైల మథితస్య తతో
స్యపానం పశ్చాచ్ఛితస్య న శిలాసు భవే ద్విఘాతః. 115

తా॥ జిల్లేడుపాలు, శృంగి భస్మము, పావురపు పెంటికలు, ఎలుక పెంటికలు, వీటిని అన్నిటిని కలిసి నువ్వులనూనెతో మెత్తగ మర్దించి, ఆయుధములపైరాసి, నానబెట్టి, ఆ ఆయుధములతో ఱాళ్ళను పగులుకొట్టిన, నవి సులభముగ పగులును,

శ్లో॥ క్షారేకదళ్యామథితేనయుక్తే దినోషితే పాయిత
మాయసం యత్, సమ్యక్ఛితం చాశ్మని నైతిభం
గం నచాన్యలోహేష్వపితస్య కౌంఠ్యమ్. 116

అరటిపట్టలు కాల్చి భస్మముచేసి, ఆభస్మమును మజ్జిగలో కలిపి, ఆయుధములను ఎఱ్ఱగకాల్చి, అందువేసి ఒక దినము ఊర బెట్టి, ఆ ఆయుధములతో ఱాళ్ళను సులభముగ పగులగొట్ట వచ్చును. ఆ విధముగ చేసినచో ఱాళ్ళను కొట్టినను ఆయుధ ముల వాడి చెడక యుండును.

—: చెఱువుల నిర్మాణము :—

శ్లో॥ పాలీప్రాగపర యతాంబు సుచిరం ధత్తే న యా
ప్రాయశః పేరితైః, తాంచే దిచ్ఛతి పారదారుభి

రపాం సంపాతమావారయే త్పాషాణాదిభిరేవ
వాపస్త్రితిచయం క్షుణ్ణం ద్విపాశ్వాదిభిః. 117

తా॥ దీర్ఘచతురాకారములో నుండు చెరువుగాని గుంటగాని "పాలి" అనబడును, తూర్పు, పడమరలు గట్లుగ కట్టబడిన చెరువు జలముచాల కాలము నిలుచును. దక్షిణోత్తరములుగ గట్లు వేయబడినచో, పడమటిగాలులచే తరచుగ అలలు రేగుచు, ఆగట్లు క్రమముగ శిథిలమగును. అలలతాకిడికి కట్టలు పాడవకుండునట్లు, చెరువుకట్టలను బలమైన దూలములతోగాని, రాళ్ళతోగాని దృఢముగ నుండునట్లు కట్టి, ముందు భాగము ఆవిధముగ గట్టిచేసి, వెనుకభాగమున మట్టిబోసి ఏనుగులు మొదలగువానితో గట్టిగాతొక్కించి, గట్టిగనుండునట్లు చేయవలయును.

—: బావిచుట్టు వృక్షములు :—

శ్లో॥ కకుభవటామ్రప్లక్షకదంబైః సనిచులజంబూవేత
సనీపైః, కురువకతాలాశోకమధూకై ర్వకుళవిమిశ్రై
శ్చావృతతీరామ్. 118

తా॥ వంకమద్ది, మఱ్ఱి, మామిడి, జువ్వి, కడిమి, ఎఱ్ఱగన్నేరు, నేరేడు, ప్రబ్బలి, వేఁచెట్టు, ఎఱ్ఱగోరింట, తాటి, అశోక, ఇప్ప, పొగడ మొదలగు జాతులవృక్షములు చెరువుల గట్లపై నాటి, పెంచవలయును.

శ్లో॥ ద్వారం చ నైర్వాహికమేకదేశే కార్యం శిలా
సంచితవారిమార్గమ్. కోశస్థితం నిర్వివరం కవా
టం కృత్వా తతః పాంసుభిరావపేత్తమ్. 119



తా॥ రాళ్ళతో గట్టిగా కట్టబడినట్టియు, సున్నము బాగుగ పూయబడినట్టియు, సందులులేని కవాటములు గలిగినట్టియు, జలద్వారములను యేర్పరచి అందుపై మట్టివేసి గట్టిగా నుండునట్లు చేయవలయును.

—: బావిత్రవ్వుటకు శుభనక్షత్రములు :—

శ్లో॥ హస్తోమఘూరాధాతిష్యధనిష్ఠోత్తరాణి రోహి
ణ్యః, శతభిషగిత్యారంభే కూపానాంశస్యతే భగణః. 120

తా॥ హస్త, మఘ, అనూరాధా, పుష్యమి, ధనిష్ఠ, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, రోహిణి, శతభిషము నక్షత్రములు బావులు త్రవ్వుటకు శుభప్రదములైనవి.

—: బావులు త్రవ్వుటకు దిక్కులు :—

శ్లో॥ ఆగ్నేయేయదికోణే గ్రామస్య పురస్య వా భవతి
కూపః, నిత్యం కరోతి దాహం జలమపి తత్రైవ
చంచలం ప్రాయః. 121. నైరృత్యకోణే బాలక
యం చ వనితాక్షయం చ వాయవ్యే, దిక్త్రయ
మేత త్త్యక్త్వా శేషాసు శుభావహాః ప్రోక్తాః.

తా॥ గ్రామమునకుగాని పురమునకుగాని ఆగ్నేయదిశయందు బావి త్రవ్విన అందుజలము ఉండకుండుటయే గాక ఆ గ్రామములేదా పురమునకు ప్రమాదములును, కష్టములును కలుగుచుండును. నైరృతి దిశయందు త్రవ్విన సంతాననష్టము. వాయవ్యదిశయందు త్రవ్విన కళత్రనష్టము కలుగును. కనుక

ఆగ్నేయ, నైరృతి, వాయవ్యములు వరకు; తూర్పు, ఈశాన్య, ఉత్తరదిశలలో వాడుకొన్నవలయును.

శ్లో. కృత్వా పరుదిక్షు ... [illegible]

ఇతి శ్రీవరాహమిహిరాచార్యకృతౌ బృహత్సంహితాయాం అర్గళశాస్త్ర కథనం నామ చతుఃపంచాశోఽధ్యాయః.

[illegible]

వరాహమిహిరాచార్యులచే చెప్పబడిన అర్గళ శాస్త్రము సంపూర్ణము.

---

నిర్మల ప్రింటింగ్ ప్రెస్, చిత్రపేట్ - రాజమండ్రి.

## ★ పంగలపల్లి ★



పైన పటములో చూపబడిన విధముగ అర్గళ పంగల పల్లను ఉపయోగించవలయును. పంగల అనగా ఒక పైవైపున రెండు శాఖలుగ చీలియున్న అర్గళ కొమ్మ అని అర్థము. ఈ అర్గళ పంగలపల్ల చేతి పొత్తము లావునకు మించి ఉండకూడదు. పొడుగు ఈ అర్గళపంగలపల్ల పొడవు ఒక అడుగునకు మించి ఉండరాదు. ఈ పంగలపల్లను ఉపయోగించు కాలములో అది పచ్చిగనే ఉండవలయును. వంపులు లేకుండా ఉండవలయును. ... [illegible]